డబుల్ కల నెరవేరేనా?

- సింగిల్ రోడ్డుతో ఇబ్బందులు
- అమలు కానీ నాయకుల హామీలు

సిరికొండ: రెండు మండలాలను కలుపుతూ.. ఉన్న రహదారిపై వందలాది వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు మండలాలు మాత్రమే కాకుండా ఇతర జిల్లాలకు కూడా వెళ్లేందుకు ఉపయోగపడుతుంది. సింగిల్‌గా ఉన్న రోడ్డును డబుల్ రోడ్డుగా ఎప్పుడు మారుతుందోనని మండల వాసులు ఎదురుచూస్తున్నారు.

ఇతర జిల్లాలను కలుపుతూ..

మహారాష్ట్ర నుంచి ఇచ్చోడకు, ఇచ్చోడ నుంచి గుడిహత్నూర్ మీదుగా ఇతర జిల్లాలు మంచిర్యాల్, కరీంనగర్‌కు ఈ రహదారి వెళ్తుంది. కానీ ఇలా చుట్టూ తిరగకుండా ఇచ్చోడ నుంచి వెళ్లే జాతీయ రహదారి 46ను కలుపుతూ.. సిరికొండ మండల కేంద్రం నుంచి ఇంద్రవెల్లికి చేరుకోవచ్చు. ఈ మూడు మండలాలను కలుపుతున్న ఉన్న సిరికొండ రోడ్డు సింగిల్ దారి కావడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నా రు.

రవాణా సౌకర్యంతో అభివృద్ధి..

డబుల్ రోడ్డు మంజూరు చేస్తే ఇక్కడి ప్రజలతో పాటు గిరిజన ప్రాంతం కూడా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుంది. రవాణా సౌకర్యాలు బాగుంటే విద్య, వ్యవసాయం, ఆరోగ్యపరంగా ముందుకు సాగుతుంది. కానీ ప్రజల చిరకాల కోరిక తీరడం లేదు. ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నారు తప్పా.. అమలు చేయడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డబుల్ రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



సిరికొండ సింగిల్ రోడ్డు

మంజూరు చేయాలి



ఇచ్చోడ నుంచి సిరికొండ మండల కేంద్రం మీదుగా ఇంద్రవెల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలి. ఇది మండల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది. మండల ప్రజలకు రవాణా కష్టాలు దూరం అవుతాయి. ఈ రోడ్డు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకువెళ్లాం.

– ఓరగంటి పెంటన్న, మాజీ సర్పంచ్, సిరికొండ

క్లుప్తంగా

పాఠశాలలో సైన్స్ ఫెయిర్



సైన్స్ ఫెయిర్‌ను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో శనివారం నేరడిగొండ, గుడిహత్నూర్, ఇచ్చోడ, నార్నూర్, బజార్‌హత్నూర్ శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలల విద్యార్థులకు సంకులస్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఎనర్జీ కన్సర్వేషన్‌ను ప్రయోగం చేసిన రవిచంద్రన్ మొదటి బహుమతి, మోడల్ అగ్రికల్చర్ ప్రయోగంలో నేరడిగొండ విద్యార్థులు రెండ బహుమతి పొందారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వార్ని వెంకట రమణ, శ్రీనివాస్, లింగన్న, దుబ్బుల రమణ, స్వప్న, రాజన్న పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం



సన్మానిస్తున్న దళిత సంఘాల నాయకులు

ఇంద్రవెల్లి: మండలంలోని భీంనగర్ కాలనీకి చెందిన పోట్‌పోడే సచిన్ ఇటీవల నేవీ మెడికల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించడంతో శనివారం అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సోన్‌కాంబ్లే జితేందర్, సభ్యులు సావంత్ రాజువర్దన్, కాంబ్లే ఉత్తం, సందీప్, ఉత్తం పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

బోథ్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 'పనుల జాతర' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకానికి తెర తీసిందని బీఆర్‌ఎస్ యూత్ ప్రెసిడెంట్ మెడిచేల్మ ప్రవీణ్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. సెగ్రిగేషన్ షెడ్లు, రైతు వేదికలు, వైకుంఠధామాలు, సీసీ రోడ్లు, సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎన్ని వేషాలు వేసినా.. ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రవీణ్ స్పష్టం చేశారు.

పేద విద్యార్థికి కలెక్టర్ ఆర్థిక సాయం



చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రాజర్షి షా

కైలాస్‌నగర్: నిరుపేద విద్యార్థి చదువుకు అటంకం కలుగకుండా కలెక్టర్ రాజర్షి షా అండగా నిలిచారు. ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన వంశీ అనే విద్యార్థి వరంగల్ ఎన్ఐటీలో ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. హాస్టల్, ఇతర ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్న తనను ఆదుకోవాలని కోరుతూ సదరు విద్యార్థి ఇటీవల ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. విద్యార్థిని పరిస్థితిని గుర్తించిన కలెక్టర్ రూ.28వేల చెక్కును విద్యార్థికి అందజేసి అండగా నిలిచారు.

యారియా అందించాలని దున్నపోతుకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇచ్చోడ: ప్రతీ రైతుకు ప్రభుత్వం యారియా అందించాలని ముఖరా(కె) రైతులు వినూత్న నిరసన చేపట్టారు. శనివారం గ్రామస్తులు దున్నపోతుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు గాడ్గే మీనాక్షి, గాడ్గే సూభాష్‌లు మాట్లాడుతూ.. రైతులు యారియా దొరకక నానా అవస్థలు పడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ట్రెయినీ కలెక్టర్ సలోని చాబ్రా అన్నారు. ఆపరేషన్ ముస్కాన్‌లో గుర్తించిన మినుగు శివకుమార్‌కు శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్ -2లో పదో తరగతిలో అడ్మిషన్ కల్పించారు. విద్యార్థికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని హెచ్‌ఎం సుధాకర్‌ను ఆదేశించారు.

కొనసాగుతున్న పంట నష్టం సర్వే



సర్వే నిర్వహిస్తున్న ఏవో ప్రమోద్ రెడ్డి, ఏఈవో



సర్వే చేస్తున్న అధికారులు

తలమడుగు: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల సర్వేను అధి కారులు నిర్వహిస్తున్నారు. శనివారం మండలంలో డోర్లీ, కప్పర్‌దేవి గ్రామాల్లో ఏవో ప్ర మోద్ రెడ్డి, ఏఈవో స్ఫూర్తితో కలిసి సర్వే నిర్వహించారు. క్షేత్రస్థాయికి వెళ్లి పంట వివరాలు సేకరిస్తున్నారు. రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. సర్వే వివరాలను కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. ఆయన రైతులు ఉన్నా రు.

జైనథ్: భారీ వర్షాల కారణంగా ముంపుకు పంటల సర్వేను వ్యవసాయాధికారులు నిర్వహిస్తున్నారు. ఎంత నష్టం వాటిల్లిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మండల వ్యవసాయాధికారి పూజ మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లో క్లస్టర్‌లో పనిచేస్తున్న ఏఈవోలకు పంట నష్టం వివరాలు తెలియజేయాలన్నారు. రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు.

సాత్నాల: భారీ వర్షాల కారణంగా ముంపు గురైన పంటల సర్వే నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి అష్రఫ్ తెలిపారు. భోరజ్ మండలంలో ఇప్పటివరకు 530 ఎకరాలలో సర్వే నిర్వహించామని, నష్టపోయిన ప్రతీ రైతు పొలం వద్దకు వచ్చి వివరాలు సేకరిస్తామన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నేరడిగొండ: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్‌ఈవో పవర్ రవీందర్ అన్నారు. మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో శనివారం ఫీవర్ సర్వే వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. మొత్తం 52 మంది రోగులను పరీక్షించగా.. 8 మంది జ్వరం, ఇద్దరు డయేరియాతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, స్వర్ణలత, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఆశ కార్యకర్త కమల పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

కూరగాయల సాగుతో అధిక ఆదాయం

గుడిహత్నూర్: కూరగాయల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి డి.నరసయ్య అన్నారు. మండలంలోని మాన్కాపూర్‌లో నిర్వహించిన కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గిరిజన రైతులు కూరగాయల సాగు ద్వారా మంచి ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఉద్యానవన పంటల సాగు వైపు మళ్లించేందుకు ఐటీడీఏ సీసీడీపీ నిధులతో కూరగాయల మినీ కిట్స్‌ను రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ సంచిలో 10 రకాల కూరగాయల విత్తనాలు ఉంటాయన్నారు. 60 మంది రైతులకు విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఉద్యానవనాధికారి సందీప్ కుమార్, రవికుమార్, పరమేశ్వర్, రైతులు పాల్గొన్నారు.



విత్తన బ్యాగులు అందజేస్తున్న నరసయ్య

సంక్షిప్త వార్తలు

అన్నదానం

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణానికి చెందిన తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో అన్నదానం నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ ట్రస్ట్ సభ్యులతో కలిసి పేదలకు భోజనాన్ని వడ్డించారు. కార్యక్రమంలో కుర్ర నరేశ్, మల్లికార్జున్, రాజు యాదవ్, సునీల్ కుమార్, చంద్రకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆరోగ్యంగా ఉండాలని పూజలు

బోథ్: మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని బోథ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్థానిక సాయిబాబా మందిరంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మల్లెపూల సత్యనారాయణ, బూరుగుల మల్లేష్, నల్ల రవి, భోజన్న, శ్రీనివాస్, వంశీ, సాయి పాల్గొన్నారు

వైన్‌షాపులో చోరీ

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని తిర్పెల్లిలోని శ్రీనివాస వైన్‌షాపులో శుక్రవారం రాత్రి చోరీ జరిగినట్లు టుటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. దుండగులు వైన్‌షాపు పైకప్పు రేకులను తొలగించి చొరబడ్డారన్నారు. కౌంటర్‌లో ఉన్న రూ.20 వేల నగదు, సెల్‌ఫోన్ , సీసీటీవీ ఫుటేజీకి సంబంధించిన డీవీఆర్‌ను ఎత్తుకెళ్లారని పేర్కొన్నారు. వైన్స్ యజమాని శివరాజు గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

బోథ్: సొనాల మండలంలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన రాథోడ్ విమలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి మంజూరైన రూ. 16,500ల చెక్కును బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో సకారం, దేవేందర్ రెడ్డి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

బోథ్: బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కిమ్స్ రీసెర్చ్ అండ్ ఫౌండేషన్ సెంటర్ సౌజన్యంతో ప్యూపిల్స్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధర్యంలో నిర్వహించారు. దాదాపు 400 మందికి ప్రజలు హాజరై వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డా. విమలాకర్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటు

ఆదిలాబాద్‌టౌన్: సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న పోరాట యోధుడన్నారు.

'ఎకరానికి రూ.25వేల పరిహారం చెల్లించాలి'

నేరడిగొండ: భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల పరిహారం చెల్లించాలని రైతుస్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వడూర్‌లో రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. ఆయన వెంట రైతులు భామనే రమేశ్, ఉపేందర్, రాములు, లక్ష్మణ్ ఉన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ఆదిలాబాద్‌రూరల్: పంజాబ్‌లోని జలంధర్‌లో జరిగిన 15వ హాకీ ఇండియా జూనియర్ మెన్ నేషనల్ చాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు వెట్టి సుదర్శన్, కొడప ప్రదీప్‌లు పాల్గొన్నారు. దీంతో వారిని కళాశాల ప్రిన్సిపాల్ శివకృష్ణ, అధ్యాపకులు శనివారం అభినందించారు. తమ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు టోర్నమెంట్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

బేల: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గణేష్‌గార్డెన్‌లో సాత్నాల, జైనథ్, బేల మండలాలకు చెందిన అర్హులైన అబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ప్రతి పేదోడి సొంత ఇంటి కలను నెరవేర్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మనోహర్‌రావు, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, విలాస్, నాక్లే రాందాస్, ఫైజుల్లాఖాన్, ఇంద్రశేఖర్ పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ రాజలింగు

నార్నూర్: గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ జాడి రాజలింగు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎస్సై అఖిల్‌తో కలిసి గ్రామపెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. డీజేలకు అనుమతి లేదని, గణేశ్ మండపాలను పకడ్బందీగా నిర్వహించుకోవాలన్నారు. మండలపాల మందుతాగినా.. పేకాట ఆడిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బానోత్ గజానంద్‌నాయక్, కోల్కాటర్ పరమేశ్వర్, జాదవ్ రెడ్డి నాయక్, కైలాస్ నాయక్, బ్రిజులాల్, లోఖండే దేవురావు, తదితరులు ఉన్నారు.

'సీపీఎస్ రద్దు చేయాలి'

నార్నూర్: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షుడు రాథోడ్ కృష్ణారావు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జాడి రాజలింగుకు వినతిపత్రం అందజేశారు. 2014 ఆగస్టు 23న తెలంగాణ ఆవిర్భావం తర్వాత జీవో తీసుకొచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న జీవోను అమలు చేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ సీపీఎస్ విధానం రద్దు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాథోడ్ రవీందర్, రాథోడ్ రమేశ్, విజయ్ పాల్గొన్నారు.

పూలాజీ బాబా ఆలయ వార్షికోత్సవం

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(బి)లో శనివారం పూలాజీబాబా ఆలయ 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం ధ్యాన మందిరంలో ప్రత్యేక ప్రార్థలు నిర్వహించి ఆలయ ఆవరణలో ధ్వజారోహణ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం ఉంటుందన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు కేశవ్ ఇంగ్లే ద్వారా ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు నిర్వహించి, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం ఉంటుందన్నారు.



ధ్వజారోహణ చేస్తున్న గ్రామస్తులు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌రూరల్: భారీ వర్షాలకు పెన్‌గంగ, సాత్నాల, మత్తిడివాగు వరద ఉధృతితో రైతులు నష్టపోయారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి మండలంలోని చాందా (టి) శివారు ప్రాంతంలో దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఆదిలాబాద్ నియోజకవర్గంలో సుమారు 25 వేల ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లిందన్నారు. సర్వే త్వరగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట అశోక్ రెడ్డి, శ్రీనివాస్, సత్యం, రంగన్న, తదితరులు ఉన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

గిరిజన గ్రామాల్లో బడిగా పూజలు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు గిరిజన గ్రామాల్లో బడిగా పూజలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పొలాల అమావాస్య పూజలు చేసిన తరువాత మరుసటి రోజు బడిగా పూజలు చేస్తారు. ఇంటి ముందు ఉంచిన మొదుగ కొమ్మలతో పాటు వెదురు కర్రలతో చే సిన గుర్రలతో పాటు పొలాల పండుగ కో సం చేసిన నైవేద్యంతో జాగేయ్ మాతరి అంటూ.. గ్రామ శివారు ప్రాంతానికి వెళ్లి పూజలు చేశారు. అనంతరం సహపంక్తి భోజనలు చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: పొలాల పండుగ తర్వాతి రోజు ఆదివాసీలు నిర్వహించే జాగే మాతరి పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. దేగామ, గిరిజాయి, జాతర్ల, కొత్తపల్లి, దేద్ర, ఉమార్ద, భూతాయి, కొలాంగూడ, ధరంపురి గ్రామాల్లో గిరిజనులు అటవీ ప్రాంతానికి వెళ్లి వనమూలికలు తీసుకువచ్చి జాగే మాతరి అంటూ నినాదాలు చేస్తూ.. ఈగలు, దోమలను పారదోలుతారు. ఇంటికి వచ్చి గ్రామ దేవతలకు పూజలు చేసిన అనంతరం నైవేద్యం సమర్పించారు. ఉయికే సుదర్శన్, సు రేశ్, అర్క సత్యనారాయణ, సిడం ఉత్తం, ఉయికే గిరిదర్, గోపిచంద్, పవన్‌కళ్యాణ్, కృష్ణ పాల్గొన్నారు.

నార్నూర్: గాదిగూడ, నార్నూర్ మండలాల్లో శనివారం బోడగ పండుగను ఘనంగా జరుపుకున్నారు. డప్పు, వాయిద్యాల మధ్య కోడంగ్‌లతో ఊరేగించారు. జాగే మాతరి జాగే అంటూ నినాదాలు చేస్తూ గ్రామ పొలిమేర వరకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యం వనదేవతకు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. అటవీ ప్రాంతంలో లభించే వనమూలికలను వెంట తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ చైర్మన్ మెస్రం రూప్‌దేవ్, తొడసం నాగోరావు, మోతిరామ్, సేద్మారావు పాల్గొన్నారు.



వన మూలికలతో ఆదివాసీ గిరిజనులు

వైభవంగా మట్టి ఎడ్ల పొలాల పండుగ

బోథ్/బజార్‌హత్నూర్: పొలాల పండుగ మరుసటి రోజు బజార్‌హత్నూర్, బోథ్ మండల కేంద్రాల్లో రైతులు మట్టి, కర్రతో తయారు చేసిన ఎద్దుల ప్రతిమలతో పొలాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎడ్ల ప్రతిమలను రైతులు హనుమాన్ ఆలయం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. డప్పుచప్పుళ్లతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి, వాగులో నిమజ్జనం చేశారు.

నేరడిగొండ: పొలాల అమావాస్య సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన స్వగ్రామమైన రాజురలోని హనుమాన్ ఆలయంలో శని వారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం పరిసరాల్లో బసవన్నల ప్రదర్శనలు నిర్వహించారు. ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొని బసవన్నలకు పూజలు చేశారు.



శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు

జిల్లా జైల్‌లో..

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని జిల్లా జైల్‌లో పొలాల అమావాస్య పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆవులను, ఎద్దులను అలంకరించారు. అనంతరం జిల్లా జైలు సూపరింటెండెంట్ అశోక్ ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం తినిపించారు. కార్యక్రమంలో జైలర్ సూర్యప్రకాష్ రెడ్డి, డిప్యూటీ జైలర్ రాథోడ్ ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతరిక్ష దినోత్సవం

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీ క్యాడెట్లకు జై విజ్ఞాన్, జై అనుసంధాన్ అనే అంశంపై ముగ్గులు, చిత్రలేఖనం, వ్యాస రచన, ఉపన్యాస పోటీలతో పాటు చంద్రయాన్ 3 పై చలనచిత్ర ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అతీక్ బేగం, వైస్ ప్రిన్సిపాల్ రఘుగణపతి, ఎన్‌సీసీ అధికారి చంద్రకాంత్, అధ్యాపకులు నరేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సైన్స్ డిగ్రీ కళాశాలలో..

పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలోనూ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలను ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంగీత, అధ్యాపకులు జగ్‌రాం, సంతోష్ కుమార్, రామాకాంత్ గౌడ్, ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు.



పోస్టర్ ప్రదర్శిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్స్

ఇంద్రవెల్లి: విద్యార్థులకు అంతరిక్షంపై అవగాహన ఉండాలని మండలంలోని గౌరపూర్ ప్రాథమిక పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు తొడసం కైలాస్ అన్నారు. శనివారం పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించారు. ప్రతిఒక్కరూ మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాదవ్ అశోక్ కుమార్, దశరథ్, కేశవ్, రాజ్‌మోహన్, కైలేశ్వరి, శైలజ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నేరడిగొండ: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీ, రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావు అన్నారు. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆడే గజేందర్ హాజరై కేక్‌కట్ చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏడీసీసీ జిల్లా అధ్యక్షుడు అడ్డి భోజా రెడ్డి, నాయకులు గోకగణేష్ రెడ్డి, అంజుమన్, బొడ్డు గంగారెడ్డి, రాజు యాదవ్, పసుల చంటి, ఆడే వసంతరావు, కుంరం కోటేష్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న ఆడే గజేందర్

నేటి నుంచి సమ్మె చేస్తాం

ఆదిలాబాద్‌టౌన్: విద్యుత్ శాఖ ఆదిలాబాద్ డివిజన్ కార్యాలయంలో జూనియర్ అకౌంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న గోపాల్ రావు బిల్లులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లను ఇబ్బంది పెడుతున్నాడని విద్యుత్ కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడు ప్రకాష్ జాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. బిల్లులు చెల్లించకపోవడంతో ఆదివారం జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్టర్లంతా సమ్మెకు చేయనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు రాము, రవీందర్ రెడ్డి, రాజేశ్వర్, అశోక్, రాజగోపాల్, నర్సింగు, కేశవ్, రియాజ్, హరిచరణ్ పాల్గొన్నారు.